ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 27.12.2025 సమయం: 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈరోజు, రేపు న్యూఢిల్లీలో జరిగే ప్రధాన కార్యదర్శుల ఐదవ జాతీయ సమావేశానికి అధ్యక్షత వహిస్తారు.
2. భారత్ లో ఎలక్ట్రానిక్స్ రంగం వేగంగా అభివృద్ధి చెందుతూ 3వ అతిపెద్ద ఎగుమతి విభాగంగా అవతరించిందని కేంద్ర ఎలక్ట్రానిక్స్, సాంకేతిక శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడించారు.
3. ప్రధానమంత్రి నరేంద్రమోదీ తన మనసులోని ఆలోచనలను దేశ, విదేశాల ప్రజలతో పంచుకునే మన్ కీ బాత్ ప్రసంగం రేపు 11 గంటలకు ఆకాశవాణిలో ప్రసారం అవుతుంది.
4. ఇండిగో విమానాల రాకపోకలకు అంతరాయం కలిగించిన ఘటనపై ఏర్పాటైన విచారణ కమిటి తన నివేదికను ప్రభుత్వానికి సమర్పించింది.

**PM-CHIEF SECRETARIES**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ నిన్న ప్రారంభమైన ప్రధాన కార్యదర్శుల ఐదవ జాతీయ సమావేశానికి ఈరోజు, రేపు అధ్యక్షత వహిస్తారు. ఈ సమావేశం న్యూఢిల్లీలో జరుగుతుంది. జాతీయ అభివృద్ధి ప్రాధాన్యతలపై నిర్మాణాత్మక , నిరంతర చర్చల ద్వారా కేంద్ర-రాష్ట్ర భాగస్వామ్యాన్ని బలోపేతం చేయడం ఈ సమావేశం ముఖ్య లక్ష్యం. ఈ సదస్సులో అన్ని రాష్ట్రాల, కేంద్ర పాలిత ప్రాంతాల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులు, ఉన్నతాధికారులు, వివిధ రంగాల నిపుణులు పాల్గొంటారు. ప్రధానమంత్రి సహకార సమాఖ్యవాద దార్శనికతలో భాగమైన ఈ సమావేశం , కేంద్రం, రాష్ట్రాలు సహకరించు కునే వేదికగా పని చేస్తుంది. రాష్ట్రాలు,

కేంద్రపాలిత ప్రాంతాలు అనుసరించాల్సిన ఉత్తమ పద్ధతులు , వ్యూహాలను గురించి ఈ సమావేశంలో చర్చలు జరుపుతారు.

NSD

**PREZ-PM GURU GOBIND**

సిక్కుల పదవ చివరి గురువు శ్రీ గురు గోబింద్ సింగ్ పవిత్ర ప్రకాష్ ఉత్సవం సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈరోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతమైన ధైర్య సాహసాలతో, అరుదైన విజ్ఞానంతో శ్రీ గురు గోబింద్ సింగ్ ప్రజలను ధర్మబద్ధంగా జీవించేలా ప్రేరేపించారని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సామాజిక మాధ్యమ పోస్టులో పేర్కొన్నారు. న్యాయం, ఆత్మ గౌరవం ఆదర్శాలను కాపాడాలనే పట్టుదలతో తన అనుచరులను శత్రువులను ధైర్యంగా ఎదుర్కొనే శక్తిగా తీర్చిదిద్దారని కొనియాడారు. శ్రీ గురు గోబింద్ సింగ్ ధైర్యం, కరుణ, త్యాగానికి ప్రతీక అని ప్రధానమంత్రి నరేంద్రమోదీ పేర్కొన్నారు. 10వ సిక్కు గురువు జీవితం, బోధనలు మానవ గౌరవాన్ని కాపాడుతునే సత్యం, న్యాయం, ధర్మం కోసం నిలబడేలా ప్రేరేపిస్తాయని ప్రధానమంత్రి నరేంద్రమోదీ పేర్కొన్నారు.

NSD

**VAISHNAW-ELECTRONICS**

భారత్ లో ఎలక్ట్రానిక్స్ రంగం వేగంగా అభివృద్ధి చందుతూ 7వ స్థానం నుండి 3వ అతిపెద్ద ఎగుమతి విభాగంగా అవతరించిందని కేంద్ర ఎలక్ట్రానిక్స్, సాంకేతిక శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడించారు. మొబైల్ తయారీలో భారత్ ప్రపంచంలోనే రెండవ అతిపెద్ద దేశమని సామాజిక మాధ్యమ పోస్టులో మంత్రి పేర్కొన్నారు. సమగ్ర పర్యావరణ వ్యవస్థను అభివృద్ధి చేయాలన్న ప్రధానమంత్రి నరేంద్రమోదీ దార్శనికత వల్లే ఎలక్ట్రానిక్స్ తయారీ రంగంలో భారత్ ఈ వృద్ధిని సాధించిందని తెలిపారు. భారీ స్థాయి ఎలక్ట్రానిక్స్ తయారీ కోసం ప్రవేశపెట్టిన పిఎల్ఐ పథకం ద్వారా 13 వేల 475 కోట్ల రూపాయలకు పైగా పెట్టుబడులు వచ్చాయని, 9.8 లక్షల కోట్ల రూపాయల ఉత్పత్తి జరిగిందని మంత్రి తెలియజేశారు. గత ఐదేళ్లలో ఈ పథకం ద్వారా 1.3 లక్షలకు పైగా ఉపాధి అవకాశాలను కల్పించడంతో పాటు తయారీ, ఎగుమతులు కూడా గణనీయంగా పెరిగాయని అన్నారు.

NSD

**PREZ-VISIT**

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈరోజు నుండి గోవా , కర్ణాటక, జార్ఖండ్ లలో నాలుగు రోజుల పర్యటనకు బయలుదేరి వెళతారు. రాష్ట్రపతి ఈ సాయంత్రం గోవాకు చేరుకుంటారు. రేపు, ఆమె కర్ణాటకలోని కార్వార్ నౌకాశ్రయం నుండి ఒక జలాంతర్గామిలో సముద్రయానం చేస్తారు. ఎల్లుండి, రాష్ట్రపతి జార్ఖండ్‌లోని జంషెడ్‌పూర్‌లో ఓల్ చికీ లిపి శతాబ్ది ఉత్సవాలకు హాజరవుతారు. అనంతరం, ఎన్ఐటి జంషెడ్‌పూర్ 15వ స్నాతకోత్సవంలో ప్రసంగిస్తారు.

**NSD**

**MEA-BRIEFING**

బంగ్లాదేశ్‌లో మైనారిటీలపై జరుగుతున్న దాడులు తీవ్ర ఆందోళన కలిగించే విషయమని భారత్ పేర్కొంది. విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ నిన్న న్యూఢిల్లీలో మీడియా తో మాట్లాడుతూ ... బంగ్లాదేశ్‌లోని మైమెన్‌సింగ్ నగరంలో ఇటీవల జరిగిన హిందూ యువకుడి దారుణ హత్యను భారత్ ఖండిస్తోందని , ఈ నేరానికి పాల్పడిన వారిని ఖచ్చితంగా శిక్షించాలని కోరారు.

బైట్ ... రణధీర్ జైశ్వాల్

కాగా, బంగ్లాదేశ్ లో జరగబోయే ఎన్నికల గురించి ఆయన స్పందిస్తూ... అక్కడ స్వేచ్ఛాయుతమైన, నిష్పక్షపాతమైన అందరి భాగస్వామ్యంతో జరిగే ఎన్నికలకు భారత్ మద్దతు ఇస్తుందని తెలిపారు. కాగా, బంగ్లాదేశ్ లో ఫిబ్రవరి 11న పార్లమెంట్ ఎన్నికలు జరగనున్నాయి.

బైట్ ... రణధీర్ జైశ్వాల్

**NSD**

**PM – MANN KI BAAT**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ తన మనసులోని ఆలోచనలను దేశ, విదేశాల ప్రజలతో పంచుకునే మన్ కీ బాత్ ప్రసంగం రేపు ఉదయం 11 గంటలకు ఆకాశవాణిలో ప్రసారం అవుతుంది. ఇది ప్రతినెలా ప్రసారమయ్యే రేడియో కార్యక్రమంలో 12 9వ సంచిక. కాగా, ఈ కార్యక్రమం ఆకాశవాణి, దూరదర్శన్ మొత్తం నెట్వర్క్ , AIR న్యూస్ వెబ్సైట్, కేంద్ర సమాచార,

ప్రసార శాఖ  YouTube  ఛానెళ్లలో కూడా ప్రత్యక్ష ప్రసారం అవుతుంది. హిందీ ప్రసంగం ముగిసిన వెంటనే తెలుగు అనువాదం రాత్రి 8 గంటలకు పున:ప్రసారం అవుతుంది.

**NSD**

**SHAH-COUNTER TERRORISM**

దేశవ్యాప్తంగా ఉమ్మడి ఉగ్రవాద నిరోధక దళం నిర్మాణాన్ని ఏర్పాటు చేయాలని హోం  శాఖ మంత్రి అమిత్ షా పిలుపునిచ్చారు . దీనిని తక్షణమే అమలు చేయాలని  రాష్ట్రాల పోలీస్ డైరెక్టర్ జనరల్స్ ను ఆదేశించారు. ఉమ్మడి  ATS వ్యవస్థ ద్వారా అన్ని  స్థాయిలలో ఉగ్రవాద దాడులను ఎదుర్కోవడానికి ఏకరీతిగా  సంసిద్ధం కావడానికి  దోహదపడుతుందని ఆయన అన్నారు. న్యూఢిల్లీలో  నిన్న జాతీయ దర్యాప్తు సంస్థ నిర్వహించిన రెండు రోజుల  'ఉగ్రవాద నిరోధక సమావేశం-2025'ను ప్రారంభించిన అనంతరం అమిత్ షా ఈ ప్రకటన చేశారు. భారత్ ఉగ్రవాద నిరోధక సామర్థ్యాలను మరింత పెంపొందించడానికి దేశంలో, ప్రపంచంలో జరిగిన ప్రతి ఉగ్రవాద సంఘటనను అన్ని సంస్థలు విశ్లేషించాలని ఈ సందర్భంగా అమిత్ షా కోరారు.

**NSD**

**DGCA-REPORT**

ఇండిగో విమానాల రాకపోకలకు అంతరాయం కలిగించిన ఘటనపై డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్  DGCA,  జాయింట్ డైరెక్టర్ జనరల్ సంజయ్ కే బ్రహ్మనె నేతృత్వంలోని విచారణ కమిటి తన నివేదికను సమర్పించింది. దేశ వ్యాప్తంగా భారీగా విమాన సర్వీసులు నిలిచిపోవడానికి దారి తీసిన పరిస్థితులను సమగ్రంగా సమీక్షించి అంచనా వేయడానికి ఈనెల 5వ తేదిన ఈ కమిటీ ఏర్పాటైంది. నలుగురు సభ్యులతో కూడిన ఈ కమిటీ నిన్న సాయంత్రం తన నివేదికను సమర్పించింది. ఇండిగో సంస్థకు సంబంధించిన మానవ వనరుల ప్రణాళిక సమర్థత, మారుతున్న విధానాలు, కార్యాచరణ సంసిద్ధతను అంచనా వేయడానికి  DGCA ఈ కమిటీని నియమించి, విస్తృత స్థాయిలో కార్యకలాపాలకు అంతరాయం కలగడానికి గల కారణాలను గుర్తించాలని కోరింది.

**NSD**

**RAILWAY-TRAIN CAPACITY**

వేగంగా పెరుగుతున్న ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని 2030 నాటికి 48 ప్రధాన

నగరాలలో రైళ్ల ప్రారంభ సామర్థ్యాన్ని రెట్టింపు చేయాలని భారత రైల్వే నిర్ణయించింది. ఈ నగరాల జాబితాలో ఢిల్లీ, ముంబై, కోల్ కతా, చెన్నై, హైదరాబాద్, బెంగళూరు, పాట్నా, భోపాల్, పూరీ ఉన్నాయి. రాబోయే ఏళ్లలో రద్దీకి అనుగుణంగా రైల్వే అవసరాలను తీర్చడానికి ఈ చర్య దోహద పడుతుందని రైల్వే మంత్రిత్వ శాఖ తెలియజేసింది. తమ పరిధి లోని డివిజన్లలో రైళ్ల నిర్వహణ సామర్థ్యాన్ని పెంచాలని, అన్ని జోనల్ రైల్వేల జనరల్ మేనేజర్లను రైల్వే బోర్డ్ ఛైర్మన్ సతీష్ కుమార్ ఆదేశించారు. పట్టణ ప్రాంతాల లోపల, చుట్టు ప్రక్కల కొత్త టెర్మినళ్లను ఏర్పాటు చేయదగ్గ ప్రదేశాలను గుర్తించి నిర్మించాలని కోరారు.

**NSD**

**J-K-SPECIAL-TRAINS**

కొత్త సంవత్సరం సందర్భంగా ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఉత్తర రైల్వే జమ్మూ డివిజన్, న్యూఢిల్లీ శ్రీ మాతా వైష్ణోదేవి కత్రా మధ్య ప్రత్యేక రిజర్వ్ డ్ రైళ్లను నడుపుతున్నట్లు ప్రకటించింది. పర్యాటకులు, యాత్రికుల రద్దీ దృష్ట్యా 16 కోచ్ లతో కూడిన ప్రత్యేక రైళ్లు ఈరోజు నుండి వచ్చే నెల 1వ తేది వరకు అందుబాటులో ఉంటాయి.

**NSD**

**IMD**

రానున్న మూడు, నాలుగు రోజులలో ఉత్తరప్రదేశ్ అంతటా దట్టమైన పొగ మంచు కురిసే అవకాశం ఉందని తెలియజేస్తూ భారత వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ జారీ చేసింది. బీహార్, హర్యానా, చండీఘుడ్, ఢిల్లీ, హిమాచల్ ప్రదేశ్, పంజాబ్ లలో కూడా ఇటువంటి పరిస్థితులే నెలకొంటాయని పేర్కొంది.

**NSD**

**WOMEN'S CRICKET**

తిరువనంతపురంలో నిన్న రాత్రి జరిగిన మహిళల మూడో టీ20 అంతర్జాతీయ క్రికెట్ మ్యాచ్‌లో భారత్, శ్రీలంకను 8 వికెట్ల తేడాతో ఓడించిం ది. 113 పరుగుల లక్ష్యం తో బరిలోకి దిగిన భారత్, షఫాలీ వర్మ 42 బంతుల్లో చేసిన 79 పరుగుల సహాయంతో కేవలం 13.2 ఓవర్లలోనే రెండు వికెట్ల నష్టానికి 115 పరుగులు చేసి విజయం సాధించింది.

NSD

**SWATI MP-I 27.12.2025**

**PM-CHIEF SECRETARIES**

Prime Minister Narendra Modi will chair the fifth National Conference of Chief Secretaries in New Delhi today and tomorrow. The three-day Conference which began yesterday, is aimed at strengthening Centre–State partnership through structured and sustained dialogue on national development priorities. Anchored in the Prime Minister's vision of cooperative federalism, this Conference serves as the forum where Centre and States collaborate, designing a unified roadmap to maximise country's Human Capital potential and accelerate inclusive and future-ready growth.

The conference focuses on the theme 'Human Capital for Viksit Bharat' covering best practices and strategies for states and Union Territories to follow. Under this theme, special emphasis for detailed discussion, is being placed on five key areas: Early Childhood Education, Schooling, Skilling, Higher Education, Sports and Extracurricular activities.

The conference features six special sessions focusing on Deregulation in States; Technology in Governance—Opportunities, Risks, and Mitigation; AgriStack for Smart Supply Chains and Market Linkages; One State, One World-Class Tourist Destination; Atmanirbhar Bharat and Swadeshi; and Strategies for a Post-Left Wing Extremism Future.

Chief Secretaries, senior officials of all States and Union Territories and domain experts among others are taking part in the Conference. <><><>**CB/DIPENDRA/PIB/0414**

**SWATI MP-I 27.12.2025**

**PREZ-VISIT**

President Droupadi Murmu will be on a four-day visit to Goa, Karnataka, and Jharkhand beginning today. The President will leave for Goa this evening. Tomorrow, President Murmu will take a sea sortie in a submarine from Karwar Harbour in Karnataka. On Monday, the President will grace the centenary celebrations of Ol Chiki Lipi, at Jamshedpur in Jharkhand. The Ol Chiki script was created in 1925 by Raghunath Murmu for the Santali language. Ol Chiki bears a huge cultural and linguistic importance to the Santhal tribal community and serves as an important element in the maintenance of their identity, literature and heritage.

On the same day, she will also address the 15th convocation ceremony of National Institute of Technology (NIT) Jamshedpur. The President will address the Antarrajyiy Jansanskritik Samagam Samaroh-Kartik Jatra at Gumla in Jharkhand on 30th of this month.
<><><>**CB/PALLAVI/0424 HRS**

**SWATI MP-I 27.12.2025**

**SHAH-COUNTER TERRORISM**

Home Minister Amit Shah has called for establishing a common Anti-Terrorism Squad (ATS) structure across the country and directed state Directors General of Police to implement it at the earliest. He said, common ATS structure for the police across the entire country, provides an opportunity for uniform preparation to counter terror attacks at every level. Mr Shah was speaking yesterday after inaugurating the two-day 'Anti-Terrorism Conference-2025' organized by the National Investigation Agency (NIA) in New Delhi. He noted that the NIA has worked extensively to develop a common ATS framework and has already
shared it with state police forces. He said, a uniform structure, will ensure standardised preparedness and response mechanisms at every level across the country.

The Home Minister highlighted the need for building an impenetrable and strong 'anti-terrorism grid' in the country for coming generations so that they can firmly confront the future challenges.

Mr Shah stressed that the country must stay two steps ahead as the landscape of terrorism is changing due to the use of technology in terrorist incidents. Mr Shah added that government is bringing an action plan to launch a 360-degree strike on organized crime. He emphasized that all agencies should analyze every terrorist incident that has occurred in the country and the world to further enhance India's counter-terrorism capabilities.

The Home Minister stressed that the Narendra Modi government is ruthlessly curbing terror in the country. He said this annual conference has become a platform to deal with emerging threats under Prime Minister Narendra Modi's vision of zero-tolerance against terrorism.

Mr Shah said, the investigations into the Pahalgam and Delhi blast cases are not ordinary policing but outstanding examples of watertight

investigation. He added that these are also a great examples of how an alert officer can save the country from such a major crisis by remaining vigilant at all times.

<><><> **CB/PIB/SUPARNA/PALLAVI/0506 HRS**

**SWATI MP- I 27.12.2025**

**MEA-BRIEFING**

India has said the unremitting hostilities against minorities in Bangladesh is a matter of grave concern. Briefing media in New Delhi yesterday, External Affairs Ministry spokesperson Randhir Jaiswal said, India condemns the recent gruesome killing of a Hindu youth in Mymensingh city of Bangladesh and the perpetrators of the crime must be brought to justice. He added that over 2 thousand 900 incidents of violence against minorities including cases of killings, arson, and land grabbing have been documented by independent sources during the tenure of the interim government in Bangladesh. He added that these incidents cannot be brushed aside as mere media exaggeration or dismissed as political violence.

**(BYTE-JAISWAL)**

Replying to another query on upcoming polls in Bangladesh, Mr Jaiswal said, India supports free, fair, inclusive and participatory elections in Bangladesh. The parliamentary elections in the neighbouring country are scheduled to take place on 12th of February.

On H-1B visa issue, the External Affairs Ministry Spokesperson said, India remains actively engaged with the US to address and minimise the disruptions caused to Indian nationals holding H-1B visas. Mr Jaiswal said, the government has received multiple representations from Indian nationals facing delays and difficulties in scheduling or rescheduling US visa appointments. He said India has raised these concerns with the US authorities in New Delhi and Washington DC. He added that these delays have caused extended hardships for affected individuals and their families, including disruptions to education.

**(BYTE-JAISWAL)**

**<><><>CB/SUPARNA/PALLAVI/0627 HRS**

**BS** **DP- I** **27.12.2025**

**DGCA-REPORT**

An inquiry committee headed by Joint Director General of Directorate General of Civil Aviation Sanjay K Bramhane has submitted its report on operational disruptions of Indigo flights. The committee was constituted on 5th of this month to conduct a comprehensive review and assessment of the circumstances that led to the massive flight disruptions across the country. The report was submitted yesterday evening by four panel committee.

DGCA constituted a four member committee to assess Indigo's adequacy of manpower planning, fluctuating rostering systems, and implementation preparedness. They were also asked to identify the underlying causes leading to widespread operational disruptions. The aviation regulator body also instructed the committee to ascertain the accountability and responsibility for planning failures that led to the breakdown of operational stability.

**<><>SHIVANG/PALLAVI/1058 HRS**

**SWATI** **DP- I**
**27.12.2025**

**PREZ-PM GURU GOBIND**

President Droupadi Murmu and Prime Minister Narendra Modi today extended greetings on the sacred Parkash Utsav of Sri Guru Gobind Singh, the 10th and last Sikh guru. In a social media post, President said, Sri Guru Gobind Singh, with indomitable courage and rare sagacity, inspired people to live righteously. She added that Sri Guru Gobind Singh welded his followers into a force that would bravely take on far mightier adversaries, driven by the zeal to protect the ideals of justice and self-respect.

Prime Minister Modi shared pictures from his visit to Takhat Sri Harimandir Ji Patna Sahib, one of the holiest Sikh shrines and the birthplace of Sri Guru Gobind Singh Ji earlier this year. Mr Modi said, Sri Guru Gobind Singh remains an embodiment of courage, compassion and sacrifice. He noted that the 10th Sikh guru's life and teachings continue to

inspire people to stand for truth, justice and righteousness, while upholding human dignity. The Prime Minister added that Sri Guru Gobind Singh’s vision of service and selfless duty has guided generations. The Prime Minister also shared memories from his visit earlier this year to Takhat Sri Harimandir Ji Patna Sahib, one of the holiest Sikh shrines and the birthplace of Sri Guru Gobind Singh. <><><>

**PALLAVI/1010 HRS**

**SWATI MP- I**
**27.12.2025**

**VAISHNAW-ELECTRONICS**

Electronics and Information Technology Minister Ashwini Vaishnaw has highlighted that electronics has emerged as India's third-largest export category, climbing from seventh place. In a social media post, the Minister said, India is the second largest mobile manufacturing country in the world. He said that India’s growth story in electronics manufacturing is driven by Prime Minister Narendra Modi’s vision of developing a comprehensive ecosystem. Mr Vaishnaw said that PLI Scheme for Large Scale Electronics Manufacturing (LSEM) attracted investment of over 13 thousand 475 crore rupees and achieved production worth 9.8 lakh crore rupees. He noted that the scheme has significantly boosted manufacturing, jobs, and exports in electronics sector by creating over 1.3 lakh jobs in the last 5 years.

The Minister said the government is now focusing on building capacity for modules, components, sub-modules, raw materials, and manufacturing machinery. He added that the Electronics Component Manufacturing Scheme is supporting this transition, with 249 applications representing1.15 lakh crore rupees investment, 10.34 lakh crore rupees production, and creating 1.42 lakh jobs. He said this marks the highest-ever investment commitment in India’s electronics sector, reflecting strong industry confidence.

Mr Vaishnaw further said that ten semiconductor units have been approved so far, with three already in pilot or early production stages. The Minister said electronics manufacturing has created 25 lakh jobs in the last decade, calling it real economic growth at the grassroots level. He said that as semiconductor and component manufacturing scales up, job creation

will accelerate further. Highlighting the impact of the Make in India initiative, the Minister said, production is growing across finished products and components, exports are rising, global players are confident, Indian companies are becoming increasingly competitive, and employment opportunities are expanding.

<><><>**PALLAVI/0807 HRS**

**SWATI MP-I 27.12.2025**

**RAILWAY-TRAIN CAPACITY**

The Indian Railways has planned to double originating train capacity in 48 major cities by 2030 to address rapidly growing travel demand. These cities include Delhi, Mumbai, Kolkata, Chennai, Hyderabad, Bangalore, Patna, Bhopal and Puri. The Railway Ministry said, this will help in meeting the traffic requirement progressively over the years.

Chairman of the Railway Board Satish Kumar has written a letter to General Managers of all Zonal Railways and asked them to increase train handling capacity across their divisions. They have been asked to identify and create new terminals in and around the urban area. It will be done for both suburban as well as non-suburban traffic, keeping in view the distinct requirements of both segments.

<><><>**CB/DIPENDRA/0733**

The Jammu Division of Northern Railway has announced the operation of special reserved trains between New Delhi and Shri Mata Vaishno Devi Katra to manage the expected surge in passenger traffic during the New Year period. The special train services, each comprising 16 coaches, will operate from today until 1st of next month in view of the heavy rush of pilgrims and tourists travelling to Jammu and Kashmir during the holiday season.

**IMD**

The India Meteorological Department (IMD) has issued a red alert for dense to very dense fog over Uttar Pradesh during the next three to four days. Similar conditions are expected to prevail over Bihar, Haryana, Chandigarh, Delhi, Himachal Pradesh, and Punjab. Meanwhile, the air quality in Delhi-NCR has been registered in the very poor category. According to the Central Pollution Control Board, the average Air Quality

Index (AQI) of the National Capital was recorded at 353 as of 7 AM today.
**SWATI MP-II 27.12.2025**

**WOMEN'S CRICKET**

In Women’s Cricket, India defated Sri Lanka by eight wickets in the third T20 International in Thiruvananthapuram last night to take an unassailable 3-Nil lead in five-match series. Chasing a target of 113 runs, India overhauled the score, posting 115 runs for the loss of two wickets in just 13.2 overs, riding on Shafali Verma’s unbeaten 79 off 42 balls. Earlier, put into bat, the visitors scored 112 runs for the loss of seven wickets in stipulated 20 overs.